368 సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు [1952]

మఖన్ సింగ్ తర్సిక్కా

1952
డిసెంబర్, 10

Vs.

పంజాబ్ రాష్ట్రము

[పతంజలి శాస్త్రి (సి.జె.), మెహర్ చంద్ మహాజన్, ముఖర్జియా, దాస్ మరియు చంద్రశేఖర అయ్యార్ న్యాయమూర్తులు]

నివారణ నిర్బంధ చట్టము (1951 లో సవరించబడిన 1950 నాటి IV వది) సెక్షన్లు 3(i), 9, 11, 12 – సలహా బోర్డుకు తెలుపడానికి ముందే , మొదటి నిర్బంధ ఉత్తర్వులోనే నిర్బంద కాలము నిర్ణయించిన ఉత్తర్వు – న్యాయబద్ధత – వ్యక్తిగత స్వేచ్ఛను హరించడం – ప్రక్రియను ఖచ్చితంగా అనుసరించాల్సిన బాధ్యత.

1951లో సవరణకు ముందు నివారణ నిర్బంద చట్టము , 1950 (ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ , 1950) స్థితి ఎలా ఉన్నప్పటికీ , 1951లో సవరించిన చట్టము క్రింద , సలహా బోర్డుకు సూచించిన మీదట అది నిర్బంధము న్యాయ సమ్మతమని నివేదించిన తర్వాత మాత్రమే నిర్బంద ఉత్తర్వులోని నిర్బంద కాలమును నిర్ణయించాలి ప్రాధమిక ఉత్తర్వులోని నిర్బంద కాలమును సూచించుట చట్టం యొక్క పథకానికి విరుద్ధము కావున సమర్ధనీయం కాదు. దానిని కేవలం అవశేషంగా పరిగణించరాదు , ఎందుకంటే, నిర్బందానికి సరైన కారణం లేదని , అతనిని వెంటనే విడుదల చేయాల్సి ఉండెనని సలహా బోర్డు నివేదించగలిగినప్పటికీ , నిర్బందితుని కేసును సరైన విధంగా పరిగణించుటలో సలహా బోర్డు పక్షపాతంనకు మొగ్గవచ్చు.

ఒక వ్యక్తి యొక్క వ్యక్తి గత స్వేచ్ఛను తొలగించే ముందు , చట్టము నిర్దేశించిన విధానం ఖచ్చితంగా పాటించాలి మరియు ప్రభావిత వ్యక్తి ప్రయోజనానికి భంగం కలిగేలా ఆ విధానానికి దూరం కాకూడదు.

అసలైన విచారణ పరిధి , 1951 నాటి పిటిషన్ నెం.308. రాజ్యాంగంలోని అధికరణ 32 క్రింద ధరఖాస్తు దారుని నిర్బంధం నుండి విడుదల కోసం హెబియస్ కార్ప స్ ను పోలిన ఉత్తర్వు కోసం ప్రార్ధిస్తూ చేసిన దరఖాస్తు.

హెచ్.జె.ఉమ్రిగర్ (కోర్టు సహాయకుడు) , పిటిషనర్ కొరకు.
ఎస్.ఎం.సిక్రి , పంజాబ్ అడ్వకేటు–జరనల్ [వారితో జింద్రాలల్] ప్రతివాది కోసం.

1951 , డిసెంబర్ 10, కోర్టు తీర్పును చదివినది:–

పతంజలి శాస్త్రి , ప్రధాన న్యాయమూర్తి:– ఆరోపించిన చట్టవ్యతిరేక నిర్బంధం నుంచి పిటిషనర్ ను విడుదల చేయమని ప్రార్థిస్తూ , రాజ్యాంగంలోని 32వ అధికరణ క్రింద దాఖలైన అభ్యర్థన ఇది. ఆ దరఖాస్తుకు మేము ఆమోదించాము మరియు అంతిమంగా వాదనలు విన్న తర్వాత పిటిషనర్ ను విడుదల చేయుటకు ఉత్తర్వులిచ్చారు. ఇప్పుడు మా ఉత్తర్వులకు గల కారణాలు తెలుపుతున్నాము.

ఇందలి పిటిషనర్ నివారణ నిర్బంధ చట్టము (ఇక ముందు “చట్టము” అని సూచిస్తారు) [ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్] 1950 సెక్షన్ 3(1) క్రింద అమృతసర్ జిల్లా మెజిస్ట్రేటు 01 , మార్చి 1950 న ఇచ్చిన ఉత్తర్వులతో అరెస్టు అయ్యి నిర్బంధించబడ్డాడు మరియు చట్టములోని సెక్షన్–7 నిర్దేశించినట్లు నిర్బంధానికి కారణాలను పిటిషనర్ కు 15 మార్చి , 1950 న తెలిపారు. ఆ నిర్బంధ ఉత్తర్వులను వివిధ కారణాలతో పిటిషనర్ సవాలు చేశాడు, కాని ఆ పిటిషన్ పెండింగ్ లో ఉండగా ఈ కోర్టు రూల్ నిసి క్రింద ప్రతివాదికి నోటీసు జారీచేసిన తర్వాత , 30 జులై 1951 నాటి మరొక నిర్బంధపు ఉత్తర్వు , అతనికి 06 , ఆగష్టు, 1951 నాడు నివారణ నిర్బంధ (సవరణ) చట్టము 1951 సెక్షన్స్ 3(1) మరియు 4 క్రింద పంజాబ్ గవర్నర్ గారు చేసినట్లుగా ఇచ్చారు మరియు కొత్తగా నిర్బంధపు కారణాలు 16–08–1951న తెలిపారు.

అందుమీదటి , ఆ ఉత్తర్వుల చెల్లుబాటును ఆక్షేపిస్తూ , దరఖాస్తు దారు ఒక అనుబంధ పిటిషన్ దాఖలు చేసారు. అందుకు ఆధారంగా ఇతర కారణాలతో పాటు సవరించిన నిరోధక నిర్బంధ చట్టము 31–03–1952తో కాలం ముగుస్తుందని , ఉత్తర్వులో తన నిర్బంధమును 31–03–1952 వరకు విధించడం అందలి నిబంధనలకు వ్యాతిరేకమన్నారు. ప్రతివాది తరపున పంజాబ్ అడ్వకేటు–జనరల్ తెలిపినట్లు ఆ నిర్బంధపు ఉత్తర్వులు కొత్తవి అన్న ఉద్దేశంలో ఇవ్వలేదని , నిర్బంధాన్ని నిరవధికంగా కొనసాగించడం మంచిదికాదని కొన్ని కేసులలో ఉత్తర్వులుస్తామని , కనుక అతని నిర్బంధపు కాలాన్ని 31–03–1952 వరకు పరిమితం చేయడానికి ఇచ్చిన ఉత్తర్వులన్నారు. ఆ ఉత్తర్వు క్రింది విధంగా ఉంది:–

తర్సిక్కాకు చెందిన మఖన్ సింగ్ తర్ సిక్కా , తండ్రి గుజ్జర్ సింగ్ , ఔట్ , జందియాలా పోలీస్ స్టేషన్, అమృతసర్ జిల్లా అనువ్యక్తిని , రాష్ట్ర భద్రతకు హాని కలిగించుట నుండి నిరోధించు ఉద్దేశంతో , ఈ క్రింది ఆదేశాలివ్వడం అవసరమని పంజాబ్ గవర్నర్ గారు సంతృప్తి చెందారు.

ఇప్పుడు , అందువల్ల , నిరోధక నిర్బంధ (సవరణ) చట్టము , 1951 (చట్టము – 1951 నాటి IVవది) ద్వారా సవరించబడిన నిరోధక నిర్బంధ చట్టము , 1950 (చట్టము – 1950 నాటి IVవది) నందలి ఉపవిభాగం (1) విభాగం 3 మరియు 4 ల క్రింద లభిస్తున్న అధికారాలు వినియోగించుకొని పంజాబ్ గవర్నర్ గారు తెలిపిన మఖన్ సింగ్ తర్సిక్కాను పంజాబ్ కారాగారాల ఇన్స్పెక్టర్–జనరల్ కస్టడీకి తీసుకొని అదుపులో ఉంచుటకు మరియు 31 మార్చి , 1952 పంజాబ్ కమ్యూనిస్టు (డిటెన్యూ) నియమాలు, 1950 లో లేదా సాధారణ ఉత్తర్వులలో నిర్దేశించినట్లుగా క్రమశిక్షణా భంగంనకు నిర్వహణ క్రమ శిక్షణ మరియు శిక్ష వంటి నియమాలకు లోబడి , రాష్ట్రంలోని ఏదేని కారాగారలో నిర్బంధించుటకు ఇందు మూలముగా ఆదేశిస్తున్నారు.

ఈ ఉత్తర్వులలోని నిబంధనలు చూడగా పిటిషనర్ ను నిర్బంధించుటకు అది ఒక కొత్త ఉత్తర్వుగా చేయుటకు ఉద్దేశించినట్లుగా స్పష్టమవుతుంది. మరియు ఉత్తర్వువోచ్చిన తర్వాత చట్టంలోని సెక్షన్–7 లో నిర్దేశించినట్లుగా కొత్త ఆధారాలు ఇచ్చిన వాస్తవం కూడా ఈ అభిప్రాయాన్ని బలపరుస్తున్నది, నిర్బంధించుటకు కొత్త ఉత్తర్వులిచ్చే ఉద్దేశం కానప్పుడు ఒక ప్రొసీడింగు పూర్తిగా అనవసరం. అయినప్పటికీ ఇది వరకటి ఒకటివ మార్చి , 1950 నాటి ఉత్తర్వుల చెల్లుబాటు పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ , ఈ కోర్టు ముందున్న పిటిషన్ విచారణ తేదీకి కేవలం నాలుగు రోజుల ముందు ముందుచెప్పిన ఉత్తర్వు దానివెంటనే కొత్త ఆధారాలు ఇవ్వడం చూస్తే , పిటిషనర్ లేవనెత్తిన అభ్యంతరాలను తప్పించుకోవాడనికి ప్రతివాది ఉద్దేశపూర్వక చర్య అని పిటిషనర్ తరుపున చెపుతూ అందువల్ల ఆ ప్రొసీడింగ్స్ నిష్ఫలమవుతామన్నారు. అది అలా ఉన్నప్పటికీ , 30 జూలై , 1951 నాటి ఉత్తర్వు, పిటిషనర్ ను నిర్బంధించడానికి పూర్వపు ఉత్తర్వులను రద్దు చేసి కొత్తగా ఇచ్చిన ఉత్తర్వుగానే పరిగణించాలన్న స్పష్టమైన అభిప్రాయంలో మేము ఉన్నాము మరియు ఆ ఉత్తర్వులో నేరుగా , చట్టం యొక్క కాలం పూర్తవుతున్న 31–03–1952 వరకు అతని నిర్బంధం ఉంటుందని ఆదేశించడం చట్టవిరుద్ధమౌతుందా అన్నదే ఇక్కడ ప్రశ్న.

ఫిబ్రవరి, 1951లో సవరణకు ముందు చట్టంలో స్థితి ఎలా ఉన్నప్పటికీ, ప్రతి నిర్బందపు కేసును సవరణ చట్టం క్రింద (సెక్షన్–9) ఏర్పాటు చేసిన ఒక సలహా మండలి ముందుంచాలని స్పష్టం చేస్తుంది

మరియు నిర్బంధానికి తగిన కారణం ఉందని మండలి నివేదిస్తే , "తగిన ప్రభుత్వము ఆ నిర్భంద ఉత్తర్వును ధృవీకరించి , తాను సరైనదిగా భావించినంత కాలం వరకు సంబంధిత వ్యక్తి నిర్భందాన్ని కొనసాగించవచ్చు (సెక్షన్ – 11). అందువల్ల , నిర్బంధము న్యాయ సమ్మతమని కేసును సూచించిన సలహా మండలి నివేదిక ఇచ్చిన తర్వాతానే , నిర్బంధపు కాలము ఎంతన్నది ప్రభుత్వము నిర్ణయించాలి మరియు అంతకు ముందు కాదు. ప్రస్తుత కేసులో మొదటి ఉత్తర్వులోనే నిర్బంధపు కాలము నిర్ణయించడం అనేది, చట్టం యొక్క క్రమ పద్ధతికి విరుద్ధము మరియు సమర్ధనియం కాదు. అయితే, సెక్షన్ 11 (2) లోని నిబంధన దృష్ట్యా, నిర్బంధనికి తగిన కారణం లేదని అడ్వైజరీ బోర్డు నివేదించినట్లయితే. సంబంధిత వ్యక్తిని వెంటనే విడుదల చేస్తాయని , అడ్వకేట్ జనరల్ కోరారు. పిటిషనర్ ను మార్చి 31 , 1952 వరకు నిర్బందించాలనే 1951 జులై 30వ తేదీ నాటి ఉత్తర్వును కేవలం అవశేషంగా పరిగణించి విస్మరించవచ్చునన్నారు. మేము ఆ అభిప్రాయాన్ని అంగీకరించలేము. అటువంటి ఆదేశం పిటిషనర్ కేసు సలహా బోర్డు ముందు ఉంచబడినప్పుడు , కేసును సరైన విధంగా పరిశీలించుటను పక్షపాతం చేస్తుందన్నది స్పష్టం. ఒక వ్యక్తి వ్యక్తిగత స్వేచ్ఛను తొలగించే ముందు , చట్టం నిర్ధేశించిన విధానాన్ని ఖచ్చితంగా పాటించాలి మరియు ప్రభావితమైన వ్యక్తికి ప్రతికూలంగా ఆ విధానానికి దూరం కాకూడదని చాలా తరచుగా నొక్కి చెప్పాల్సిన పనిలేదు.

పిటిషన్ అనుమతించబడింది.

ప్రతివాదికి ఏజెంట్: PA మెహతా.